


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 23 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 19


## ఇనుగుర్తి అంగడి వేలం పాటకు
# జాప్యం ఎందుకు ?



అంగడి వేలం పాట మరిచిన అధికారులు

సంవత్సరం నుండి వేలం పాటకు నోచుకోని ఇనుగుర్తి అంగడి

తైబజార్ వసూళ్లు ఏమవుతున్నట్లు ?



ఇనుగుర్తి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ అయిన ఇనుగుర్తి గ్రామంలో ప్రతి బుధవారం కూరగాయలు అమ్ముకునే వారు మరియు చిరు వ్యాపారస్తులు సంత నిర్వహిస్తుంటారు. ప్రతి సంవత్సరం వేలం పాట నిర్వహించి వేలంపాటలో గెలుపొందిన వారికి తైబజార్ ను అప్పగిస్తారు.కాని మిగతా 2లో..

## రానున్న మేడారం మహా జాతరకు
# శాశ్వత పనులు

ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్): వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం మహా జాతర వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులు శ్వాస్వతౌగా నిలిచేలా పనులు పూర్తి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మహా జాతరకు ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం 145 కోట్ల రూపాయలను కేటాయించనున్నదని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మిగతా 2లో..

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఫీల్ విజిట్ చేసి ప్రతిపాదనలు సమర్పించాలి

మహా మేడారం జాతరకు 145 కోట్ల రూపాయలతో పనులు

మంత్రి సీతక్క



## సస్పెండ్ చేయించాడనే పగతో
# యువకుడి హత్య

అదును కోసం చూసి హత్యకు ప్లాన్ చేసిన కానిస్టేబుల్

కానిస్టేబుల్‌తో సహ ఐదుగురిని అరెస్టు చేసిన హన్మకొండ పోలీసులు

నిందితులు వద్ద నుంచి ఒక కారు, రెండు ఆటోలు,రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఎయిర్ పిస్టోల్ స్వాధీనం

హత్యకేసు వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

2లో

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్దిదారులకు సహకారం అందించాలి

భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి

ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి

2లో






# తెగిపోయిన 33 కెవి లైన్
# తప్పిన పెను ప్రమాదం

భయాందోళనలో చెరుకూరు వాసులు

2లో



## ఇనుగుర్తి అంగడి వేలం పాటకు

# జాప్యం ఎందుకు.?

మొదటి పేజీ తరువాయి..




సంవత్సరం కావస్తున్న అంగడి వేలం పాట నిర్వహించకపోవడం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.అంగడి వేలంపాట నిర్వహించకపోవడంతో స్వయంగా గ్రామపంచాయతీ సిబ్బందే ప్రతి బుధవారం అంగడి రోజు తిరిగి




తైబజార్ డబ్బులను వసూలు చేస్తున్నారు.ఎంత తైబజార్ వసూలవుతుందో కూడా కనీసం తెలియదు.అయితే వసూలు అయిన డబ్బులు గ్రామ అభివృద్ధికి వినియోగిస్తున్నారో లేదా అధికారులు వాడుకుంటున్నారా అనే అంశం చర్చనీయాంశంగా మారింది.అంగడి బహిరంగ వేలం పాట నిర్వహిస్తే ఒకేసారి దాని ద్వారా వచ్చిన కొంత మొత్తం నగదు గ్రామ పంచాయతీలో జమ అయి గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని పలువురు గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చిన వెంటనే అంగడి వేలం పాటను నిర్వహిస్తాంగోపు లక్ష్మీకాంత్, ఇనుగుర్తి పంచాయితీ కార్యదర్శి. అంగడి వేలం పాటకు సంబంధించి ఉన్నత అధికారులకు నివేదిక పంపించాం.అధికారుల నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఇనుగుర్తి అంగడి వేలం పాటను బహిరంగంగానే నిర్వహిస్తాం.

## తెగిపోయిన 33 కెవి లైన్

## తప్పిన పెను ప్రమాదం

### భయాందోళనలో చెరుకూరు వాసులు



వాజేడు ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామ లోని 33 కెవి లైన్ గాలి దుమారానికి తెగిపోయింది .ఆ ప్రాంతంలో ఉన్న ఇండ్లు కంచెలపై పడడంతో ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. డేంజర్ తో కూడుకున్న 33 కెవి విద్యుత్ లైన్ ఊరు మధ్య నుంచి తీయడంతో చెరుకూరులోని ప్రజలు ఎప్పుడు ఏ గాలి దుమారానికి ఏమవుతుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రమాదాలు జరగకముందే ముందు జాగ్రత్తగా సరిగా ఈ 33 కెవి విద్యుత్ లైన్ ఊరు శివారు ప్రాంతం నుంచి తీసుకెళ్లాలని కోరుతున్నారు.

# రానున్న మేడారం మహా జాతరకు శాశ్వత పనులు

మొదటి పేజీ తరువాయి..



మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన 2026 సంవత్సరంలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు చేపట్టనున్న పనులను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో లాగా జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పనులు పూర్తి చేయకుండా కనీసం ఆరు నెలల సమయం తీసుకుని పూర్తి నాణ్యత పనులు ముగించాలని సూచించారు. వచ్చే సంవత్సరంలో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర తో పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరుగుతుందని, రెండు పెద్ద పండుగలను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కుంభమేళ తరహాలో జరుగుతున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేయాలని, గత మహా జాతర సందర్భంగా మిగిలి ఉన్న 50 కోట్ల రూపాయలను రానున్న మహా జాతరకు వినియోగిస్తామని తెలిపారు. గద్దెల పరిసర ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దరమే కాకుండా జంపన్న వాగుపై ఐదు కోట్ల రూపాయలతో పెద్దలు పిల్లలు సేద తీర్చుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని, ప్రణాళిక బద్ధంగా శాశ్వత పనులు చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరము కానున్న పనులను ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేయాలని, మహా జాతర సందర్భంగా రైతులకు అవగాహన నిర్వహించాలని అన్నారు. జాతర సందర్భంగా త్రాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత జాతరలో మేడారంలో జరిగిన ఇబ్బందులను సీసీ కెమెరాల పుటేజీల చూసి తద్వారా మేడారం లో ఏర్పాటు చేసి పనులను గుర్తించాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ గతంలో జరిగిన మేడారం మహా జాతర సందర్భంగా పనిచేసిన అధికారులు ఇప్పటికీ జిల్లాలో పనిచేస్తున్నారని, వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని రానున్న మహా జాతరను విజయవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. పలు శాఖల ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి అంచనాలను తయారు చేస్తామని, గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ములుగు డిఎస్పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎఫ్డిఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సస్పెండ్ చేయించాడనే పగతో యువకుడి హత్య

హన్మకొండ 22 మేజర్ న్యూస్ (సూర్య) : ములుగు జిల్లాకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సాయి ప్రకాశ్ హత్య కేసులో పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.వివాహేతర సంబంధం విషయం బయట పెట్టారని పగతోనే సాయిని అదును కోసం చూసి హత్యచేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడించారు... ఈ నెల 15వ తేదీన రాత్రి 11 గంటల నుండి ములుగు జిల్లా, వెంటాపురం(వాజేడు) ప్రాంతానికి చెందిన చిడెం సాయి ప్రకాశ్ (మృతుడు) హన్మకొండ అదృశ్యమైనట్లుగా వచ్చిన ఫిర్యాదుపై హన్మకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా యువకుడి బంధువులు ఇచ్చిన సమచారంతో మృతుడితో మనస్పర్థలు వున్న ములుగు వెంకటాపురం కానిస్టేబుల్ శ్రీనివాస్పై అనుమానం వ్యక్తం చేశారు.పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని పోలీసులు నిందితుల్లో ఒకడైన డేవిలీ సాయిని హన్మకొండ బస్టాండ్లో అదుపులో తీసుకోని విచారించగా,మిగితా నిందితులు అందరు వరంగల్ కోర్టు వెనుక భాగంలో ఆటోలో వున్నట్లుగా ఇచ్చిన సమాచారంతో మరో నలుగురు నిందితులను అరెస్టు చేశారు,మహిళా నిందితురాలు నిర్మలను హన్మకొండ బస్టాండ్లో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ప్రధాన నిందితుడైన కానిస్టేబుల్ శ్రీనివాస్ 2009 హైదరాబాద్లో కానిస్టేబుల్గా ఎంపికై పరస్పర బదిలీల్లో నిందితుడు హన్మకొండ బదిలీ అయినాడు.మరికొద్ది రోజులకు 317 జి.ఓ ప్రకారం మరోమారు శ్రీనివాస్ ములుగు జిల్లాకు వాజేడ్ వెంకటాపురం పోలీస్ స్టేషన్ బదిలీ అయినాడు. నిందితుడు ఈ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహించే సమయంలో ఇదే ప్రాంతంలో నివసించే మరో నిందితురాలు నిర్మలతో పరిచయం ఏర్పడింది.ఈ పరిచయం కాస్తా అక్రమసంబంధంగా మారటంతో నిందితురాలి బంధువు వరసకు కొడుకైన మృతుడు సాయి ప్రకాశ్తో పాటు నిందితురాలి భర్తతోపాటు ఆమె బంధువులు కానిస్టేబుల్ శ్రీనివాస్ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు కానిస్టేబుల్ శ్రీనివాస్ను సస్పెండ్ చేసారు.కొద్ది కాలం అనంతరం ప్రధాన నిందితుడు శ్రీనివాస్ తిరిగి గత



ఏడాది డిసెంబర్ మాసంలో విధుల్లో చేరాడు.తనపై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసి సస్పెండ్ కారణమైన మృతుడి సాయి ప్రక్పా పగ పెంచుకున్నాడు.నిందితుడు శ్రీనివాస్ తగిన సమయం కోసం ఎదురు చూసాడు.ఈ నెల 15వ తేదిన నిందితురాలు నిర్మల తన మామాగారికి ఆరోగ్య పరీక్షలకై కొసం తన భర్తతో పాటు,సాయి ప్రకాశ్తో కలిసి హన్మకొండకు కారులో వచ్చినట్లుగా నిందితుడు శ్రీనివాస్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో,వెంటనే నిందితుడు శ్రీనివాస్ మిగితా నిందితులతో కల్సి అదే రోజు రాత్రి మృతుడు సాయి ప్రకాశ్ ఒంటరీగా ప్రయానిస్తున్న కారును ఆటో వెంబడిస్తూ సుమారు రాత్రి 11.30 సమయంలో నిందితులు గోపాల్పూర్ క్రాస్ రోడ్ వద్ద వున్న బేబి సైనిక్ స్కూల్ వద్ద నిందితులు కారు అడ్డగించి,కారులో ఎక్కి కారును నడుపుతూ మృతుడు సాయి ప్రకాశ్ తీవ్రంగా కొట్టుకుంటూ హసన్పర్తి శివారు ప్రాంతంలో కారు ఆపి మృతుడు సాయి ప్రకాశ్ను నిందితులు శాలువతో గొంతుని బిగించి దారుణంగా హత్య చేసారు.హత్య అనంతరం నిందితులు మృతుడి కారులోనే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెడు గడ్డ తండా గ్రామ శివారులోని ఓ బావిలో మృతుడి మృతదేహాన్ని పడవేసి నిందితులు తిరిగి వేలేరు మీదుగా హన్మకొండ ఏషియన్ మాల్ ప్రాంతంలో కార్ను పార్క్ చేసినట్లుగా నిందితులు పోలీసుల విచారణలో వెల్లడించారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రస్తుతం ములుగు వెంటాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ 1.బాషబోయిన శ్రీనివాస్, చింతగట్టు,హన్మకొండ జిల్లా,2. డేవిలీ సాయి, గుంటూరు జిల్లా, ఆ.ప్ర, 3. ఆలోత్ అరుణ్కుమార్ ఆలియాస్ పండు, హన్మకొండ, 4.సబావత్ అఖిల్ నాయక్, హన్మకొండ, 5. రాజు, హన్మకొండ, 6.చింతం నిర్మల, వెంటాపురం (వాజేడు), ములుగు జిల్లాకు చేందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, సీఐ సతీష్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.ఈ ప్రెస్ మీట్ లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,ఏ.ఎస్పీ మనన్ భట్ పాల్గొన్నారు.



# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

బచ్చన్నపేట ,ఏప్రిల్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: రైతులు ధాన్యాన్ని కనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. మంగళవారం, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ గ్రామంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎలాంటి అలసత్వం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన



రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని తెలిపారు. కేంద్రం పరిశీలనలో డీటీ సీఎస్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## అత్యవసరమైతే తప్ప ఎండ పూట ప్రజలు బయట తిరగవద్దు

### పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



పరకాల ,ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ సూర్య: గత రెండు మూడు రోజుల నుండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున ప్రజలు తప్పని సరి పరిస్థితి ఉంటే తప్ప బయట తిరగ కూడదని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. ఒక వేళ బయటకు వెళ్లినా వెంట గొడుగు, మంచినీళ్లు తీసుకెళ్లాలని తెలిపారు. ఎండ తీవ్రత వల్ల గ్రామాలలో మంచి నీటి ఎద్దడి రాకుండా పంచాయతీ కార్యదర్శులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి, ఏవైనా ఇబ్బందులు ఉంటే మండల పంచాయతీ అధికారి, ఆర్.డబ్ల్యు.యస్ ఏఈతో సంప్రదించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం విషయంలో ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని దోమల బెడద లేకుండా ఫాగింగ్ కూడా చేపించాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే ఎంపీడీఓ దృష్టికి తెస్తే ఉన్నతాధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని అన్నారు . గ్రామాలలో ఏ.యన్.యం లు ఆశాల వద్ద ఓ ఆర్ యస్ పాకెట్లు అందుబాటులో ఉంచవలసినదిగా మండల వైద్యాధికారి ని కోరారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఏపిఎం రవీందర్



జఫర్ గడ్, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం కటకం రవీందర్ అన్నారు. మంగళవారం మండలంలోని రఘునాథపల్లి, సూరారం గ్రామాలలో గ్రామీణ మహిళా సమైక్య సంఘంల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఐకేపీ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు రైతులు పండించిన ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 క్వింటాకు చెల్లిస్తుందని అలాగే సన్న వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని బి గ్రేట్ వరి ధాన్యానికి క్వింటాకు 2300 రూపాయలు నేరుగా రైతు అకౌంట్లలో జమ చేయనున్నట్లు వారు తెలిపారు రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యాల కొనుగోలు కేంద్రాల వద్ద దాన్ని అమ్ముకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిసి లు మెరుగు నర్సింగం, ఓరుగంటి సోమయ్య, రఘునాథ్ పల్లి తాజా మాజీ సర్పంచ్ బొమ్మినేని శ్రీదేవి పెద్దిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, యాతం నరసింహులు రేవూరి రమేష్, యాకయ్య రఘునాథ్ పల్లి వివోఏలు అరుణ, సునీత కొనుగోలు కమిటీ సభ్యులు సిహెచ్ రాధిక, పి రాధిక, నిర్మల, శ్యామల కొమరమ్మ, సూరారం వివోఏ ఎన్ రజిత ఐకెపి సంఘం మహిళలు పాల్గొన్నారు.



# ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం

**రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే చట్టం భూ భారతి**

**భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్ లైన్ మానిటరింగ్ ఉండాలి**

**రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాస్ లు నిర్వహించాలి**

**రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి**

వేలేరు ,ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ సూర్య: భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి – 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం





ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ గారికి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో తహసీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి



భూ భారతిలో అధికారాల వికేంద్రీకరణ

నిర్ణీత గడువులోపు భూమి మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం

జియో మ్యాపింగ్ తో పక్కాగా భూమి హద్దుల నిర్ణయం

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





నర్మట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు సంపూర్ణ అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం జిల్లాలోని నర్మెట మండలంలోని అమ్మాపూర్ రోడ్డులో గల కేఎస్ఆర్ గార్డెన్స్ లో భూ భారతి – ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం – 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఈ భూ భారతి చట్టంలో ఉందని, అంతేకాకుండా ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించిందని వెల్లడించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాల్లో రికార్డులు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు, భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో సెక్షన్ – 4(4) కింద తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అంతకు ముందు భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి ఈకలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను అడుగగా, వాటిని కలెక్టర్ నిశితంగా వివరించి, నివృత్తి చేశారు. అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ లు మహిపాల్ రెడ్డి, రామానుజ చారి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చెల్పూర్ లో సన్న బియ్యంతో సహపంక్తి భోజనం

గణపురం రూరల్ ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఈఅన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజుఈ నివాసంలో ఎమ్మెల్యే, గండ్ర సత్యనారాయణ రావు ,గ్రామానికి చెందిన నాయకులతో కలిసి నేలపై కూర్చుని సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఎంపీడీవో ఎల్ భాస్కర్ చెల్పూర్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



## భూ సమస్యల సత్వర పరిష్కారానికే

# భూ భారతి నూతన చట్టం

ధరణి తో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు

రైతులకు అవగాహన కల్పించడం కోసమే సదస్సులో ఏర్పాటు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ (చిట్యాల) ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య: భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూ భారతి నూతన చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందనిగతంలో ధరణి తో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని భూ భారతి చట్టంతో భూమి హక్కుల భద్రంతో పాటు భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ముందస్తుగా భూ భారతి చట్టం అమలు, అందులోని అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధరణి స్థానంలో తెచ్చిన భూ భారతి చట్టం రికార్డుల్లో తప్పులు సవరణకు అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.దరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాల్సి ఉండటం వల్ల 10 సంవత్సరాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు కూడస్ ఏమి చేయలేకపోయారని రెవెన్యూ వ్యవస్థకు తీరని కళంకం తెచ్చారని ఆనాడు రైతులు అధికారులపై పెట్రోల్ పోసిన ఘటనలు జరిగాయని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో అధికారంలోకి రాగానే రైతుల సమస్యలు పరిష్కారానికి సులభమైన చట్టాన్ని తెస్తామని ప్రకటించారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల 14 డా బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున చట్టాన్ని ప్రారంభించామని తెలిపారు. భూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక. మార్పుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దరణిలో రూల్స్ ఫ్రేమ్ చేయలేదని కానీ భూ భారతి చట్టంలో రూల్స్ ఫ్రేమ్ చేసారని తెలిపారు. చట్టంలోని అంశాలు ప్రజలకు తెలియాలనే ఉద్దేశ్యంతో మండలస్థాయిలో భూ భారతి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దరణిలో క్షేత్రస్థాయిలో విచారణకు అవకాశం లేదని, ఈ చట్టంలో విచారణకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మనిషికి ఆధార్ ఎలా ఉందో భూమికి భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. భూదార్ జారీ వల్ల అన్ని రికార్డులు పకడ్బందీగా భద్రపరచడం జరుగుతుందని అన్నారు. సాదా బైనామా పెద్ద సమస్య అని జూన్ 2, 2014 ముందు కొనుగోలు చేసి సాగులో ఉన్న వారిని ప్రామాణికంగా తీసుకుని మీ సేవ ద్వారా ఆన్లైన్ చేసిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసీల్దార్ హేమ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





చెన్నారావుపేట, ఏప్రిల్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట, ఖానాపూర్ మండలాల రైతు వేదికల వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సులకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరైనారు. భూ భారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ప్రజల భూ సమస్యలను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవ్వడమే కాకుండా భవిష్యత్తులో భూ సమస్యలు, భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ధరణి పేరుతో గతంలో గ్రామాల్లో విచ్చలవిడి చేశారని పేర్కొన్నారు. వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని, చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశారన్నారు. భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారని. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా లను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నామన్నారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చామని, ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 1971లో గల ఆర్ ఓ ఆర్ చట్టంలోని సమస్యలు ప్రక్షాళన చేసేందుకు 2020 లో ధరణి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని కానీ, రూల్స్ తీసుక రాకపోవడం వలన కొన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పరిధిలో ఉండేది కాదని , భూ రికార్డుల ఏదైనా మార్పులు చేయాల్సి వస్తే కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం భూభారతి చట్టంతోపాటు రూల్స్ ను కూడా తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అనేక సమస్య పరిష్కార మార్గాలను చూపించడం లో ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ చేయడానికి ముందు భూమి సర్వే మ్యాప్ తయారీ గతంలో లేదని, ప్రస్తుతం ఈ భూభారతిలో పట్టాదారు పాస్ పుస్తకంలో రైతుకు కలిగిన భూమి యొక్క మ్యాప్ కూడా పొందుపరచడం జరిగిందని, దీన్ని ప్రస్తుతము భూదార్ కార్డుగా పిలవబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలోనే విచారించాలనేది ఈ చట్టం లో అమలు అవుతుందని, 30 రోజులలో వారసత్వ భూమి మ్యుటేషన్ చేయనట్లయితే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందని దానికి కారణం అధికారి అలసత్వంగా చూపబడుతుందని తద్వారా అధికారులు జవాబుదారీతనాన్ని అనుసరించేందుకు ఈ చట్టం తయారు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు పూర్తీ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి , ఆర్డీవో ఉమారాణి , మండల ప్రత్యేక అధికారులు బాలకృష్ణ, సౌజన్య, తహసిల్దార్లు ఫణి కుమార్, కిరణ్ , ఎంపీడీవోలు, మండల అగ్రికల్చర్ అధికారుల తో పాటు నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాల్వాయి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**సామాన్యులకు,ప్రజలకు అందుబాటులో**

**భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025**

**మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**



గూడూరు ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్మణ్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు మంగళవారం మండలంలోని భూపతి పేట రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ మురళి నాయక్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి,హాజరై మొదటగా తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి వినిపించి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం – 2025 పై అవహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని దాని ప్రకారం దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు, గతంలో భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రతి ఒక్కరికి గ్రామ అధికారి నుండి కలెక్టర్ స్థాయి వరకు వివిధ సమయాలు కేటాయించడం జరిగిందని ఆ సమయాలలో దరఖాస్తు రైతు రైతు యొక్క క్షేత్రస్థాయి పరిశీలన చేసి తగు న్యాయం చేయడానికి ఈ చట్టం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం, సేవలు, అందించడం జరుగుతుందని, హక్కుల రిజిస్టర్ నిర్వహణ ప్రకారం, రైతు యొక్క ఆధార్ లింకు ద్వారా భూధార్ నెంబర్ కేటాయించడం జరుగుతుందని, రైతు యొక్క భూమి సర్వే చేసి మ్యాపులు ఫిక్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకోసం ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి భూ సమస్యలు రాకుండా ఉంటాయని ఆయన అన్నారు అనంతరంమహబూబాబాద్ శాసనసభ్యు లు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ ద్వారా తాను కూడా స్వయంగా నష్టపోయానని, మన ప్రభుత్వం సామాన్య రైతులకు, ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉండేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు తద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని గూడూరు మండల పరిధిలోని సీతానాగారం భూ సమస్యల పరిష్కారం నిమిత్తం అవసరమైతే ముఖ్యమంత్రి గారితో స్వయంగా మాట్లాడతానని ఈ నూతన చట్టం ద్వారా వారికి పక్కాగా న్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులు మహిళలకు యువతకు అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. ధరణి సమయంలో రెవెన్యూ అధికారులు సామాన్య ప్రజలకు రైతులకు న్యాయం చేయలేక పోయారని ప్రస్తుతం ప్రవేశ పెట్టిన ఈ చట్టం ద్వారా అప్పీళ్లు, దరఖాస్తుల స్థితిగతులు వేగంగా సేవలు అందుతాయన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారిగత ధరణి, ప్రస్తుత భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం – 2025 ల వ్యత్యాసం, సేవలపై క్లుప్తంగా రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడిఏ శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, బీరం శ్రీపాల్ రెడ్డి,చంటి స్వామి, బొల్లి కొండ మధు, ఎండి రసూల్, సంబంధిత అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





**వరంగల్ సీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన**

**బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను**

**సంతోష్ రెడ్డి,మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి**



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల వరంగల్ నూతన సీపీ గా బాధ్యతలు స్వీకరించిన సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ను మంగళవారం బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని శాంతి భద్రతలు మరియు ఇతర విషయాల గురించి నాయకులు కమిషనర్ తో చర్చించారు. వీరితో పాటు ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు, జిల్లా నాయకులు సంపత్, అరణ్య, ఋత్విక్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం | 23 | ఏప్రిల్ | 2025

### ఇంటికో మనిషి.... ఊరుకో బండి..

# కెసిఆర్ సభకు రండి

### బిఆర్ఎస్ నాయకులు ఏఎంసి మాజీ డైరెక్టర్ నక్క చిరంజీవి



పరకాల, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 27 తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఇంటికో మనిషి, ఊరుకో బండి, కేసీఆర్ సభకు రండి అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్క చిరంజీవి పరకాల ప్రాంత కార్మిక కర్షకులకు, ప్రజలకు, యువత కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షల ప్రతిరూపంగా 2001 ఏప్రిల్ లో ఆవిర్భవించిన బిఆర్ఎస్ ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దిక్సూచిగా నిలిపి తెలంగాణ ప్రజలను ఏకతాటిపై నడిపి ఎన్నో కష్టనష్టాలకు అవమానాలకు అణిచివేతకు వెనకడుగు వేయకుండా ప్రజలను అంటిపెట్టుకొని రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని అన్నారు.నాడు స్వరాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలో,ఆ తర్వాత 10 యేండ్లు అధికారంలో, నేడు ప్రతి పక్షంలో ,తెలంగాణ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ప్రజల తరుపున నిలబడ్డది కేసీఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా మాత్రమేనన్నారు.14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల పాలన మేలవింపు తెలంగాణ ప్రజల గుండె చప్పుడుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమం పిడికిలెత్తి రజతోత్సవ వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. బిఆర్ఎస్ 25 ఏళ్ల మహాప్రస్థానం సందర్భంగా ఈనెల ఏప్రిల్ 27న మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది ప్రజా పాలన కాదని రాక్షస పాలనని దాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలకు రజతోత్సవ సభ భరోసానిస్తుందని తెలిపారు. పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పిలుపుమేరకు పరకాల ప్రాంత ప్రజలు యువత మహిళలు కార్మికులు రైతాంగం ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకై జరుగుతున్న మహోద్యమంలో భాగస్వాములు కావాలని నక్కచిరంజీవి పిలుపునిచ్చారు.

## ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన బిడ్డ



తొర్రూరు ఏప్రిల్ 22 మేజర్ న్యూస్(సూర్య) : తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్, మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది గిరిజన రైతు బిడ్డ.మండలంలోని నాంచారి మడూర్ శివారుగుడి బండ తండకు చెందిన నిరుపేద రైతు గుగులోతు వెంకన్న వినోదల కుమార్తె సనిత పదవ తరగతి వరకుతొర్రూరుకేంద్ర ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదివి, ఇంటర్లోహైదరాబాదులో చదివివార్షిక పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించి,తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది.సనిత సాధించిన విజయాన్ని చూసి చిన్నతనం నుంచి విద్యను బోధించిన ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన గందె వర్ష



జఫర్ గడ్, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య: మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో జఫర్ గడ్ మండల కేంద్రమైన జఫర్ గడ్ (వడ్డే గూడెం) కు చెందిన గందె వర్ష ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ ను సాధించడం జరిగింది.గందె సోమన్న -మమత కుమార్తె అయిన వర్ష హన్మకొండలోని ఒక ప్రయివేట్ కళాశాలలో చదువుతుంది. కాగా తమ గ్రామానికి చెందిన వర్ష ఇంటర్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించడంపై గ్రామస్థులు,ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

### ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరించిన 'కొండా మురళి

వరంగల్ టౌన్, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు రాంనగర్ లోని కొండా నివాసానికి చేరుకుని తమ సమస్యలను విన్నవించారు. వారి సాధకబాధకాలను సహృదయంతో విని సంబంధిత





పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ఎలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కి వచ్చి తనను సంప్రదించవచ్చునని ప్రజలకు స్పష్టం చేశారు.బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని , ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి, మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వారికి భరోసానిచ్చారు.

### రైతులకు పూర్తి స్థాయిలో దోహదపడే చట్టం

# భూ భారతి చట్టం

### భూ భారతి చట్టం... భూమి హక్కుల రికార్డు చట్టం

### అధికారులు సైతం నూతన చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### అవగాహన లేకుండా కొత్త సమస్యలు తీసుకురావద్దు

.ధర్మసాగర్ ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్);ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు



రైతులకు వివరించారు. రైతుల సందేహాలను రెవెన్యూ అధికారులు నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని ఇప్పుడు అలాంటి సమస్యలు తాలేత్తకుండా భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి



అవకాశం లభిస్తుందని అన్నారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రాథోడ్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి




**పాఠశాలల అభివృద్ధికి అధికారులు సమిష్టి కృషి చేయాలి**

**విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది**

**మోడల్ పాఠశాలలో సైన్స్ ల్యాబ్**

**డైనింగ్ హాల్ నిర్మాణానికి 30 లక్షలు కేటాయిస్తాం**

**చెల్పూర్ పాఠశాలలో కంప్యూటర్లు ఏర్పాటు**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం,చెల్పూర్ పాఠశాలల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు**

**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

గణపురం రూరల్ ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని పాఠశాలల అభివృద్ధికి అధికారులు సమిష్టి కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఘనపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. మొదట విద్యార్థులు పాఠశాలల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే, అధికారులకు ఘన స్వాగతం పలికారు అనంతరం జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మోడల్ పాఠశాలలో 15 లక్షలతో మరమ్మతులు పనులు పూర్తి చేయడం జరిగిందని మరో 30 లక్షలు వెచ్చించి సైన్స్ ల్యాబ్ డైనింగ్ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చెల్పూర్ పాఠశాలలో కంప్యూటర్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామని అందుకు అనుగుణంగా విద్యార్థుల సంఖ్య కూడా పెంచాలని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఇష్టపడి చదవాలని ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టి స్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం



పోతోందన్నారు.చదవుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు.విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని అన్నారు.చెల్పూర్ పాఠశాలలో వాష్ రూమ్స్ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు.పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు చెప్పారు. అనంతరం పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం



చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉపాధ్యాయులను శాలువాతో సన్మానం చేశారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ ఎల్ భాస్కర్ భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ చెల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఇమ్మడిశెట్టి తిరుపతి, చెల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల కలలు సహకారం

**ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇల్లు**

**ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరణ**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

హనుమకొండ ,ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోని ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల కలలు సాకారం అవుతాయాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారువేలేరు మండలం శాలపల్లి గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం ఐ.కే.పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతోందని అన్నారు. వేలేరు మండలంలో అందరికీ పక్కా ఇళ్లతో శాలపల్లి గ్రామం మాడల్ విలేజ్ గా మారాబోతుందని



తెలిపారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున ఫైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా వేలేరు మండలం లో ప్రత్యేక ప్రేమతో శాలపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.



అందుకే ఒక్క శాలపల్లి గ్రామంలోనే 79ఇందిరమ్మ ఇళ్లతో పాటు అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినవారు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే పనులు ప్రారంభించిన 4గురు లబ్ధిదారులకు లక్ష రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. శాలపల్లి గ్రామంలోని రెండు కుంటలను వచ్చే నాలుగు నెలల్లో గోదావరి జలాలతో నింపి పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అలాగే వేలేరు నుండి పిచర రోడ్డు అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. ఒక ఏడాదిలోనే 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు



లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఇంత గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్ డిఓ పీడీ, ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక



జనగామ అర్బన్, ఏప్రిల్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ లు, పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి+3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో



ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25 శాతం రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతం కావాలని తెలిపారు వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని , ఆర్డీఓ లు గోపీరామ్, వెంకన్న, డి ఆర్డీ ఓ పీడీ వసంత, హౌసింగ్ పి డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ధర్మసాగర్ ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్): ధర్మసాగర్ మండల కేంద్రంలో ఐ.కే.పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అవి సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా



ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఇంత గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి సదానందం, ఎంపిడివో అనిల్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారి రాజేష్, వ్యవసాయ కమిటీ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, మహిళా సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## కల్తీ , కాలం చెల్లిన ఐస్ క్రీమ్ ఉత్పత్తులపై టాస్‌పోర్స్ కొరడ

వరంగల్ టౌన్, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్, కరీమాబాద్ లోని దయానంద్ ఐస్ క్రీమ్ డిస్ట్రిబ్యూటర్ లో ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండా, తయారీ, గడుగు తేదిలు ముద్రించకుండ, పాడైన అమ్మకానికి సిద్ధంగా నిల్వచేసిన 9 రకాల సుమారు 94,500 రూపాయల విలువ గల ఐస్ క్రీమ్ ఉత్పత్తులు సీజ్ చేశారు. వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత,పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు,టాస్కోఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్ ఆధ్వర్యం లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జి . బాబులాల్ తన సిబ్బంది తో ఇరుకుళ్ళ సదానందం నడుపుతున్న దయానంద్ ఐస్ క్రీమ్ తయారీ, డిస్ట్రిబ్యూషన్ షాపు లో వరంగల్ టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ , ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు సంయుక్తంగా దాడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండా, తయారీ, గడువు తేదీలు ముద్రించకుండ అమ్మకానికి సిద్ధంగా, పాడైన ఉన్న దాదాపు 9 రకాల సుమారు 94,500 రూపాయల విలువ గల ఐస్ క్రీమ్ ఉత్పత్తులు స్వాధీనం చేసుకుని షాప్ ఓనర్ ఇరుకుల్ల సదానందం ప్రాపర్టీ తో పాటు తదుపరి చర్య నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారికి అప్పగించినట్లు తెలిపారు. ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా,కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించినా, నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రముఖ బ్రాండ్లను మార్పు చేసి విక్రయాలు చేస్తున్న నకిలీ వస్తువులపై నిఘా ఉంచామని,గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపారులపై చర్యలు తీసుకుంటామన్నారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రవి తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపిసి నుండి మచ్చిక సాయి తేజ 984, మొహమ్మద్ సాబీర్ పాషా 963, ఎంపీసీ నుండి ఎస్. వివేక్ 948, ఎండి వసీం అహ్మద్ 945, ప్రథమ సంవత్సరం ఎంపీసీ నుండి ఎండి. రియాన్ 416, జి.రాజ్ కుమార్ 405, బైపిసి నుండి ఎండి.అత్తఉర్రహ్మాన్ 356 సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజ్ కుమార్ ,శేఖర్ , సుధాకర్, కృష్ణ, ముస్తఫా, గీతారాణి , వార్డెన్ షేక్ వలి పాషా పాల్గొన్నారు.

## పలిమెల పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన డిఎస్పి




మహాదేవపూర్ ఏప్రిల్ 22 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం లోని పోలీస్ స్టేషను మహాదేవపూర్ సీఐ రామచంద్రరావు తో కలిసి తనిఖీ చేసిన కాటారం డిఎస్పి రామ్ మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా డీఎస్పీ స్టేషన్ సిబ్బంది చేస్తున్నటువంటి విధులను అడిగి తెలుసుకున్నారు మరియు పోలీస్ స్టేషన్ కి సంబంధించినా రికారడ్స్ ను పరిశీంచడం జరిగింది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం తో జాగ్రత్త గా ఉండాలి అని, గోదావరి తీరప్రాంత గ్రామాలు మరియు మావో యిస్టు లు దాటడానికి అనుకూలంగా ఉన్న గోదావరి ఫెర్రీ పాయింట్లు అయినటువంటి సర్వాయి యిపేట, దమ్మూరు,బూరుగు గూడెం, నీలం పల్లి, బండారి గూడెం, ముకునూర్ వంటి గ్రామాలను ఆనుకొని ఉన్న ఫెర్రీ పాయింట్ల కు సంబంధిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మావో యిస్టు లు దాటడానికి అనుకూలంగా ఉన్న ఫెర్రీ పాయింట్ ల పైన నిరంతర నిఘా ఉండాలని పలిమెల ఎస్సై కి సూచించారు. విధి నిర్వహణలో జాగ్రత్త గా ఉండాలని హెచ్చరించారు.ముకునుర్ మరియు పలిమెల గుత్తి కోయ గూడెం లోని గుత్తి కోయల గురించి మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో మహదేవ్ పూర్ సీఐ,రామచందర్ రావు తో పాటు ఇతర పోలీస్ అధికారులు,సివిల్ మరియు టి ఎస్ ఎస్ పి పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన గురుకుల పాఠశాల విద్యార్థులు



రాయపర్తి,ఏప్రిల్ 22(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఆజీ.క్క.ఇ. విభాగంలో అశ్విత 981/1000, క్క.ఇ. విభాగంలో పవిత్ర 954/1000,గౌఛ్బిజ్ఞొఛ్బిజూ కఔ.ఖీ. విభాగంలో లయశ్రీ 991/1000 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఆజీ.క్క.ఇ. విభాగంలో వర్షిత 435/440,క్కఇ. విభాగంలో శ్రీనిధి 445/470,ఒకేషనల్ కఔ.ఖీ. విభాగంలో హర్షిత 492/500 సాధించారు. ప్రథమ సంవత్సరంలో 96%, ద్వితీయ సంవత్సరంలో 98% ఉత్తీర్ణత సాధించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సరిత,ఉపాధ్యాయులు అభినందించారు.



## ఘనంగా బుగులు వెంకటేశునికి అష్టదళ పాదపద్మారాధన

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),ఏప్రిల్22,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని గుట్టపై గల శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామికి మంగళవారం ఘనంగా అష్టదళ పాదపద్మ ఆరాధనశ్రవణనక్షత్రం హోమము కళ్యాణము నిర్వహించారు.ఇందులో భాగంగా స్వామి వారినిబంగారు పద్మాల తో అంగరంగ వైభవంగా అర్చకులు కార్యక్రమం నిర్వహిచారు. శ్రావణ నక్షతము పురస్కరించుకొని మూలమంత్ర హవనము స్వామివారి కల్యాణము ఘనంగా నిర్వహించడం జరిగింది. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రములో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కిరణ్మయి దంపతులు అన్నమనేని హనుమాన్ ప్రసాద్ – అనుషలు 516 చెల్లించి అష్టదళ పాదపద్మారాధన సేవలో, కల్యాణంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వరంగల్ వాస్తవ్యులు సత్యనారాయణ విజయ దంపతులు,హైదరాబాద్ వాస్తవ్యులుపేరి లక్ష్మణ్ రావు శర్మ ప్రభావతి దంపతులు అన్నదాన ప్రసాద వితరణకు దాతలయ్యారు.ఈ కార్యక్రమంలోఆలయ ధర్మకర్త మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేష్, జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్ ఎం,అర్చకులు బి .రవీందర్ శర్మ , సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సంజీవిని లాంటింది సీఎంఆర్ ఎఫ్

### మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్22,మేజర్ న్యూస్(సూర్య):పేద ప్రజలకు సంజీవిని లాంటిది ముఖ్యమంత్రి సహాయనిధి అని మాజి ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మి నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో బాధితునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన (3,50,000) రూపాయల ఎల్ వో సిని హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి మీదికొండ గ్రామ మాజీ సర్పంచ్ స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు యాదవ్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ

పర్వతగిరి (ఏప్రిల్ 22 )సూర్య న్యూస్: పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ గరల్స్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఈ విద్యాసంవత్సరంలో పాఠశాల సాధించిన ప్రగతిపై చర్చించడమే కాక, ఇంతవరకూ నిర్వహించిన 12 పేరెంట్స్ టీచర్ మీటింగ్లలో ప్రస్తావించిన ముఖ్య అంశాలను పునఃసమీక్షించారు.పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం గా ఉన్న తల్లిదండ్రుల కమిటీ సభ్యులందరిని ఈ సందర్భంగా సన్మానించారు. వారి సహకారం వల్ల పాఠశాల పలురకాల పురోగతిని సాధించగలిగిందని ప్రిన్సిపాల్ శ్రీమతి పి.అపర్ణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పి ఎం శ్రీ కార్యాచరణల గురించి కూడా సమగ్రంగా తెలియజేశారుఈ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా సెల్ఫీ పాయింట్ను పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి మరియు వైస్ చైర్మన్ శ్రీ వేల్పుల కుమారస్వామి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంతేకాక, పేరెంట్స్ కమిటీ సభ్యులు మంకాల యాదగిరి, మేకరి మల్లికార్జున్, ముజ్జిగ అనిల్ రావు, ములుగురు సుమన్, సుమలత, శ్రీ విద్య, గోగుల లావణ్య, ఐలపాక స్వప్న, బిర్రు కరుణాకర్, పెయింటర్ కుమార్, గోపాల్, యాకోబు, నరేష్, బండారి రాజు, మౌనిక, తదితరులు పాల్గొని ప్రోత్సాహకంగా పాఠశాలలో ప్రతి క్లాసులో ఫస్ట్ సెకండ్ మరియు థర్డ్ వచ్చిన విద్యార్థులకు



మెమెంటోలు అందించారు.






# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యుల అన్నారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఉపాధ్యాయ బృందంతో బడిబాట నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో బోధించే విద్యా విధానాన్ని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో క్లాసులు బోధించడం జరుగుతుందన్నారు. ఇలాంటి సౌకర్యాలను విద్యార్థులు తల్లిదండ్రులు పంది పుచ్చుకొని తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నాణ్యమైన విద్యను ఆటపాటలతో విద్యార్థులకు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత బోధించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో పడి ప్రభుత్వ విద్యను విస్మరించొద్దన్నారు. లక్షల రూపాయలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఖర్చు చేసి ఆర్థికంగా చితికిపోవద్దని సూచించారు. కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ బడిలో ఇంగ్లీష్ మీడియం విద్యను బోధిస్తున్నామనరు. ప్రభుత్వ సహకారంతో పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి రాజకుమారి, ఎం అనిత, ఎండి రహీం, జి సురేష్, గాయల సుమన్ తదితరులు పాల్గొన్నారు.2





# మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



### ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 22,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంగా త్వరలో నిర్వహించబోయే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ కోరారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మూడు దశాబ్దాల అలుపెరగని సామాజిక ఉద్యమ నిర్మాతగా వర్గీకరణ విజయ ఫలాలు జాతికి అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన పీడిత వర్గాల ఆత్మగౌరవ, హక్కుల ఉద్యమ ప్రతీక మందకృష్ణ మాదిగ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు రావడం. మాదిగ జాతికి గర్వకారణమన్నారు. మూడు దశాబ్దాల ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయినటువంటి వర్గీకరణ నెరవేరడంతో ఘనంగా సత్కరించుకొని చైతన్య స్ఫూర్తిని సభతో పొందాలని అన్నారు.జాతి అధినేతకు అన్ని పక్షాలు ఏకమై ఘన సన్మానం చేసేలా మన అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునేలా శ్రమించాలని జాతి చైతన్యం మీదనే మన వర్గాల భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని అందుకు అందరిని కలుపుకొని ముందుకు నడవాలని కోరారు.సభ విజయవంతం కోసం నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ మండలాల జిల్లా రాష్ట్రస్థాయి నాయకులందరూ వ్యక్తిగతంగా పని విభజన చేసుకొని మండలాల వారీగా ఇన్చార్జులుగా ప్రకటించుకోవడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్, ఎమ్మెస్పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్,ఎమ్మెఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నలిమెల నాగరాజు, రడపాక ఆధాం , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గోవిందు ఇస్సాకు, హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ్డు శాంతి సాగర్ ,స్టేషన్ ఘనపూర్ మండల ఎమ్మెఎస్పీ అధ్యక్షుడు గాదె శ్రీధర్, ఎమ్మార్పీఎస్ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్, జిల్లా నాయకులు దర్శనాల రవి, జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాస్,మచ్చ అబ్బయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

### రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### చిట్యాల మండలంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం



భూపాలపల్లి సూర్య ప్రతినిధి (చిట్యాల) ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు అన్నారు.మంగళవారం చిట్యాల మండలం, నవాబ్ పేటలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగంగా, సమర్థవంతంగా జరగాలనిసూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని సూచించారు. కొనుగోలులో అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే అధికారులదే భాద్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, డిఎం రాములు, తహసిల్దార్ హేమ, మార్కెట్ కమిటీ, సింగిల్ విండో ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన మోడల్ విద్యార్థులు





మల్హర్, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం ఎడ్లపల్లి పీఎం మోడల్ కళాశాల విద్యార్థులు గత రికార్డును తిరగరాసి కొత్త చరిత్ర సృష్టించిన కళాశాల విద్యార్థులు. ఇంటర్ మీడియేట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మీనం శ్రీజ 460/470, ఈగ శిరీష 453/470,బైపీసీ విభాగంలో యాదండ్ల శ్రీవిగ్న 415/440, సీఈ సి విభాగంలో తోట అలేఖ్య 453/500 ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఇంటర్ మీడియేట్ ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో నూకల శ్వేత 932/1000, బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో జాగరి మధుమిత 919/1000, సీఈసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో



అనుముల వైష్ణవి 960/1000 మండల స్థాయిలో నిలవడం జరిగింది. ప్రభుత్వ కళాశాలలో చదివిన మట్టిలో మాణిక్యాలు అని పలువురు అభినందనలు తెలిపారు.ఉత్తీర్ణత సాధించిన బాలబాలికలను, అధ్యాపక బృందాన్ని స్థానిక నాయకులు ,తల్లిదండ్రులు అభినందించారు.

# భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకే పోషణ పథకాలు





### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### భూపాలపల్లి ఐ డి ఓ సి లో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకే పోషణ పథకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవా రం భూపాలపల్లి ఐ డి ఓ సి లో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు.పోషణ పక్షం₹8 ఏప్రిల్ నుండి 22 వరకు అవగాహన సదస్సులు, ఆరోగ్య సదస్సులు, పోషకాహార ప్రదర్శనలు, వైద్య శిబిరాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఏప్రిల్ 22 చివరి రోజున పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపలి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై, పోషణ పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పోషణ పథకాలు కీలకమని. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సరైన పోషకాహారం అందించేందుకు అందరూ బాధ్యత వహించాలని ప్రతి తల్లి తన శిశువును ఆరోగ్యవంతంగా పెంచేందుకు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పోషణ పక్షం సందర్భంగా గ్రామస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు, ఆరోగ్య పరీక్షలు, పోషకాహార సదస్సులు



నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామని ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో పోషకాహార అవగాహన పెరుగుతుందని పోషణ అభియాన్ ను విజయవంతం చేయడంలో ఆంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల పాత్ర అమూల్యమని తెలిపారు.మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ పిల్లల్లో పోషకాహార లోపాలను నిర్ధారించేందుకు బరువు, ఎత్తు కొలతలు, హేమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించామని గర్భిణులకు, బాలింతలకు ప్రత్యేకంగా పోషకాహార కిట్లు, అవగాహన పుస్తకాలు అందించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన తాడిచెర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు

### మండల టాపర్ గా... రామిడి చాందిని

### ఎంపీసీ 973 మార్కులు

### సన్మానించిన మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు



మల్హార్, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివిన రామిడి చాందిని ఎంపిసి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితలలో 973మార్కులు సాధించి మండల్ టాపర్ గా నిలిచింది. ప్రధమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితలలో రామిడి చందన ఎంపీసీ లో 456,రామిడి అనూష 456మార్కులు సాదించారు. తాడిచర్ల ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు వంద శాతం అందరు ఉత్తీర్ణత సాధించడం ఆనందం గా ఉంది అని కళాశాల ప్రిన్సిపాల్ ఉమ మహేశ్వరి తెలిపారు. మండల టాపర్ గా నిలిచిన రామిడి చాందినిని మాజీ ఎంపిపి మలహాల్ రావు, కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, సినియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ రావు, అర్ని ఉదయ్ తో పాటు పంచాయతీ కారోబార్ ఎండి అజ్మత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా కార్యకర్తలు తరలిరావాలి

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి, ఏప్రిల్ 22(మేజర్ న్యూస్ సూర్య): హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో ఈ నెల 27 న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జిను గు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లెతాకుల రంగా రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, తాళ్ళపల్లి సంతోష్ గౌడ్, కర్ర రవీందర్ రెడ్డి,సాయి గౌడ్, వేణుగోపాల్ రెడ్డి,యాదగిరి రెడ్డి,సంకినేని ఎల్లస్వామీ,చందు రాము యాదవ్,చందు సతీష్,ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి పలు పార్టీల నాయకుల పరామర్శ



నర్సింహులపేట ఏప్రిల్ 22 సూర్యా మేజర్ న్యూస్: పలు పార్టీల నాయకుల పరామర్శ. మండలంలోని కౌసల్యదేవుపల్లి గ్రామానికి చెందిన ప్రైమ్ 9 డోర్నకల్ నియోజక వర్గ రిపోర్టర్ బత్తిని సతీష్ తండ్రి సోమయ్య అనారోగ్యం తో మృతి చెందటం తో వారి కుటుంబాన్ని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండ బిక్షం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు నూకల అభినవ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొమ్మినేని రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిలుకల రమేష్ పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి కుటుంబానికి ఏళ్ల వేళల అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు



మరియు మరిపెడ మాజీ సర్పంచ్ రామ్ లాల్,మండల నాయకులు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్త ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డీఎస్ రెడ్యానాయక్**



నర్సింహులపేట, ఏప్రిల్ 22 సూర్య మేజర్ న్యూస్. ప్రతీ కార్యకర్త ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్.వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజితోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం నర్సింహులపేట మండల కేంద్రంలో రజితోత్సవ సభకు సంబంధించిన వాల్ రేటింగ్ వ్రాశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రజితోత్సవ సభను విజయవంతం చేయాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.నర్సింహుల పేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో వాల్ రైటింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి బిఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తూ పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వివరించాలని ప్రజలకు అనునిత్యం బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జగదీశ్వర్, కర్ల నాగన్న,మదర్, పెండెం యాదగిరి, గండి సతీష్, రావుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కోడం బాలకృష్ణ ను పరామర్శించిన సీతక్క



మంగపేట, ఏప్రిల్ 22, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ ఇటీవల బైక్ యాక్సిడెంట్ లో గాయపడగా విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లిపల్లి శివయ్య, కొంకతి సాంబశివరావు, సారయ్య, ఇందారపు లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**భూపాలపల్లి డీఎస్పి అవిరినేని సంపత్ రావు**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డీఎస్పి అవిరినేని సంపత్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని టాస్క్ సంస్థ నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని, విద్యార్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు ఈనెల 27వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాలులో నిర్వహించే జాబ్ మేళాలో సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్ లతో నేరుగా హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డీఎస్పి విజ్ఞప్తి చేశారు.

# పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి

**ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 80.12 శాతం సాధించి**
**రాష్ట్రంలో ములుగు జిల్లాను విద్యార్థులు**
**మొదటి స్థానంలో ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షించదగ్గ విషయం**
**విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు**
**జిల్లా యంత్రాంగానికి అభినందనలు**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,**
**స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**




ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్): ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో మంత్రి ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను అందించడంతో పాటు కంప్యూటర్ పై అవగాహన కల్పించడానికి అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను మంజూరు చేయడం జరిగిందని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా నూతన విద్య బోధనను అందించడం జరుగుతున్నదని అన్నారు. విద్యను బోధించే ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని, పిల్లల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. విద్యలో రాణించినప్పుడే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు.

# భూ భారతి చట్టంతో అందరికీ మేలు

**-రైతులు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయి**
**-రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం**
**-మంత్రి దనసరి అనసూయ సీతక్క**




మంగపేట, ఏప్రిల్ 22, సూర్య(మేజర్ న్యూస్):భూ భారతి చట్టంతో రైతులకు, ప్రజలకు మేలు అని పంచాయతీ రాజ్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ తో కలిసి సీతక్క హాజరై మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయాంలోని ధరణితో రైతులు, ప్రజలు పడ్డ కష్టాలు మాయమై కాంగ్రెస్ తెచ్చిన భూ భారతి కష్టాలను తీరుస్తుందన్నారు. రైతులు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయని త్వరలో రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి వీఆర్ఏ, సర్వేయర్ల పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో అధికారులనే కాకుండా తప్పులు చేసే వారిని శిక్షించే విధంగా చట్టంలో మార్పులు చేసినట్లు తెలిపారు. జూన్ 2 నుంచి ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల భూ సమస్యలను తెలుసుకుని దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ప్రతి మనిషికి ఆధార్ ఎలా ఉందో ప్రతి రైతుకు భూధార్ కార్డు ఇచ్చి ఖాతా నెంబర్లు ఇవ్వనున్నట్లు సీతక్క తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాని కన్నీళ్లు తుడిచేందుకు భూ భారతి చట్టం అధికారులు పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు భూ భారతి అండగా ఉండనున్నట్లు మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. భూ భారతి చట్టంతో 90 శాతం సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భూ భారతి చట్టంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. భూమి అంటే నమ్మకం, భరోసా అన్నారు. రైతులు సక్సెషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసీల్దార్ విచారణ చేసి మ్యుటేషన్ చేస్తారన్నారు. 30 రోజుల్లో పరిష్కారం కాని పక్షంలో 31వ రోజు సమస్య ఆటోమేటిక్ గా పరిష్కారం అవుతుందన్నారు. అధికార వికేంద్రీకరణతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతులకు భూ సమస్యల పరిష్కారం గ్రామాల్లోనే జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త భూ భారతి చట్టం తెచ్చి గతంలో పెండింగ్ లో ఉన్న సాదాబైనామాలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎ ఎస్ పీ శివం ఉపాధ్యాయ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, తహసీల్దార్ తోట రవీందర్, ఎం పీ డి వో భద్రు, ఏవో చేరాలు, డి పీ ఆర్ వో రఫీ, సీఐ శ్రీనివాస్, ఎస్ ఐ టీ వి. ఆర్. సూరి, ఆర్ ఐ లు శ్రీనివాస్, యేసు పాదం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నేల,నీటి సంరక్షణ పై వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ




కేసముద్రం,జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): నీరు,భూమి యాజమాన్య శిక్షణ, పరిశోధన సంస్థ ( వాలంటరీ ) రాజేంద్ర నగర్,హిమాయత్ సాగర్ హైదరాబాద్,శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం రైతు వేదికలో జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు, రెండు రోజుల శిక్షణలో భాగంగా వాలంటరీ డైరెక్టర్ హైదరాబాద్ విజయ గౌరీ, మహబూబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల,వాలంటరీ ఏడీఏ ఏ.సునీత,ఏఓ ఎస్ అన్నపూర్ణ, నెటాఫిమ్ డీజీఎం ఏ ఎస్ సుబ్బారావు,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న అధ్యక్షతన నేల, నీటి సంరక్షణ మీద శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు.అదే విధంగా ఉపరపల్లి గ్రామం రైతు వేదికలో రైతులకు నేల, నీటి సంరక్షణ యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా దారిత ప్రాంతాలలో నేల,నీటి సంరక్షణ పద్ధతులు,డ్రిప్ ఇరిగేషన్, స్పింకులర్ల ఇరిగేషన్ వాడకము,వర్షపు నీటిని నిలువ చేసే పద్ధతులు, నీటి కుంటలు,మల్చింగ్ విధానము, చిన్న చెక్ డ్యాం లతో వర్షపు నీటి సంరక్షణ,బావులలో నీటిమట్టం పెంపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీరు,భూమి సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తల మీద, వరి సాగులో నీటిని ఆదా చేసే పద్ధతులు, మెట్ట పంటలలో బిందు,తుంపర సేద్యం వలన కలిగే ప్రయోజనాల గురించి శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులకు రెండు రోజులు ఇవ్వనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయనిర్మల తెలిపారు. అదేవిధంగా, పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల మీద వారు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఏఓ ఆఫీస్ సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు, జిల్లాలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరించిన అమ్మఆదర్శ పాఠశాలకమిటి చైర్మన్ స్వరూప మోహన్



నెల్లికుదురు జనవరి7 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిబడి తండా చివారు వరంబండ తండాలోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాలలో భాగంగా అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భూక్య స్వరూప మోహన్ 6000 విలువగలబీరువాను సోమవారంకాంప్లెక్స్ హెడ్మాస్టర్ మంగతాయి చేతుల మీదుగా పాఠశాల కింద చేశారు.అనంతరం కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ పాఠశాలకు ఉపయోగకరమైన బీరువాను అందించినందుకు స్వరూప మోహన్ లను అభినందించారు.బీరువా అందజేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల దేవేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాగి రమేష్,ఉపాధ్యాయులు రాజశేఖర్,సి అర్ పి కవిత,ఉపాధ్యాయుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సత్యనారాయణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు, సభ్యుల మధ్య ఈ ఎన్నిక జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం జరుగుతుందని, సాంస్కృతిక సారథి కళాకారుల సంక్షేమం కోసం పనిచేయడం జరుగుతుందని, నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తామని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికిఈ సందర్భంగా కంబాలపల్లి సత్యనారాయణ, కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక అనంతరం సత్యనారాయణను, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, సాంస్కృతిక సారథి సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు కొమురే వెంకన్న, గద్దె రాంనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్, మునికుంట్ల ఐలేష్, బండ వెంకన్న, జిన్నా, ఉప్పరి సురేష్, బక్కి యాది, దేశెట్టి ప్రవీణ్, కందుకూరి అనిల్, దర్శనం యుగంధర్, ఆరెపల్లి నరేష్, పాష, సట్ల అంజలి, డాంగి రోజా, వజ్జా రాజ్యలక్ష్మి, పోతు అశ్విని, చెడుపాక కవిత, ఈసం సింధుజా, కోదుమూరి కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్టియు ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండారి మంజుల



మంజులను సన్మానించిన ఆశా వర్కర్లు

పరకాల రూరల్ జనవరి 7 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర బిఆర్టియు ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండారి మంజుల ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. వారి ఎన్నిక పట్ల పరకాల మరియు రాయపర్తి పిహెచ్సి పరిధిలోని ఆశా వర్కర్లు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆశా వర్కర్లు మందులను నడికుడ మండలం రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాల్లో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి అధ్యక్షులు పి సునీత. లలిత .రమ.శైలజ .నిర్మల .రమాదేవి.సౌందర్య.పిహెచ్ సీ అశాస్. పాల్గొనడం జరిగింది.

# నర్సంపేట ఐఎంఏ మీ నిర్ణయం మార్చుకోవాలి



### నర్సంపేట ఐఎంఏ మీ నిర్ణయం మార్చుకోవాలి

### ఐ ఎం ఏ పెంచిన ఓపి మరియు మత్తు డాక్టర్ల ఫీజులను వెంటనే విరమించుకోవాలి.

నర్సంపేట, జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య):ఈరోజు నర్సంపేట పట్టణంలోని సిపిఐ (ఎం-ఎల్) పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ (ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోడెం మల్లేశం మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఐఎంఏ డాక్టర్లు గత రెండు రోజుల క్రితం సమావేశమై ఓ పి సేవలకు 300 రూపాయల నుండి 400కు రూపాయలకు మత్తు డాక్టర్ల ఫీజు 2000 రూపాయల నుండి 2500 రూపాయలకు పెంచాలని నిర్ణయం చేయడం జరిగినది. ఇది నర్సంపేట ప్రాంత ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఉన్నది. ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని డాక్టర్లు హాస్పిటల్ యాజమాన్యాలు ఆర్ఎంపీ డాక్టర్లతో రహస్య ఒప్పందాలు చేసుకొని వైద్యం కోసం వచ్చిన పేషంట్ల నుండి ఓ పి ఫీజు కింద 300 రూపాయలు టెస్టుల పేరుతో ఒక పేషెంట్ నుండి 1500 నుండి 2000 రూపాయలు ఒకవేల పేషంటును గనుక హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకుంటే ఒక రోజుకు బెడ్ చార్జ్ కింద 3000 నుండి 5000 రూపాయలు డాక్టర్ ఫీజు నర్స్ ఫీజు మెయింటెనెన్స్ ఫీజు ఇలా అనేక రకాలుగా చార్జీలు వేసి రోగి నుండి ఒక రోజుకు వేళల్లో గుంజు వేయడం జరుగుతున్నది. దానికి తోడు తమకు నచ్చిన మెడికల్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకొని, తమ ఇష్టానుసారమైన ఎమ్మార్పీ రేట్లను మందులపై ముద్రించుకొని, సుమారుగా ఒక పేషెంట్ నుండి మందులపైన మూడు వేల నుండి 5వేల ఐదువేల రూపాయల వరకు లాగటం జరుగుతున్నది. అలాగే చిన్న ఆపరేషన్ నుండి మొదలుకొని డెలివరీ గర్భసంచి ఆపరేషన్లకు 30 నుండి 50, 60 వేల వరకు రూపాయలు పేషెంట్ నుంచి లాగేసుకోవడం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలోని హాస్పిటల్ల్లోఎలాంటి కనీస సౌకర్యములు లేకుండానే కార్పోరేట్ స్థాయిలో ఫీజులను లాగి వేస్తూ ఉన్నప్పటికీ దీనిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం జరుగుచున్నది. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వం నుండి తీసుకున్న పర్మిషన్ కు విరుద్ధంగా తమ నర్సింగ్ హోమ్ లను నడుపుతూ రోగుల నుండి లక్షల రూపాయల్ని సొమ్ము చేసుకోవడం జరుగుచున్నది. మరోవైపున ఇప్పటికే నర్సంపేట పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లలో హాస్పిటల్లో తీసుకుంటున్న ఫీజులు ఆకాశాన్ని అంటి ఉన్నప్పటికీ, మరోవైపున మళ్లీ ఓ పి తదితర చార్జీలను పెంచి పేషంట్ల నుండి ఇష్టానుసారంగా దోపిడి చేయుటకు నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు సిద్ధపడుతున్నారు. కావున నర్సంపేట ఐఎంఏ డాక్టర్లు ఇప్పటికైనను పునరాలోచన చేసి ఓపి మత్తు డాక్టర్ల మరియు తదితర సేవల కోసం పెంచే ఫీజులను విరమించుకోవాలని కోరుతున్నాము. అలాగే సంబంధిత అధికారులు నర్సంపేటలోని నర్సింగ్ హోమ్ లలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న హాస్పిటల్స్ పైన, డాక్టర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమావేశంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి, జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, కామ్రేడ్ రామచందర్, కామ్రేడ్ బర్ల గౌరయ్య పాల్గొన్నారు.

# స్టడీ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయి తేజ



పరకాల రూరల్ జనవరి 7 మేజర్ న్యూస్:తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరమ్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఈ నెల 4వ తేదీన జరిగిన సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ లో నడి కూడ మండలం కౌకొండ గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పూరేళ్ళ సాయితేజ తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. ఈ నెల 21న హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు హనుమకొండ జిల్లా నుండి ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, సోషల్ స్టడీస్ గైడ్ టీచర్ సాంబరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లితండ్రులు, కౌకొండ గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ గోల్కొండ అరుణ, విద్యార్థి తల్లిదండ్రులు పూరెళ్ళ రాజయ్య మంజుల, సాయికిరణ్, గ్రామ నాయకులు మేకల చిరంజీవి, మేకల రఘుపతి, ప్రశాంత్, అనిల్, అంగన్వాడి టీచర్లు కవ్రూన్, తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

### జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ ను హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

### డిఎంజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్



నెల్లికుదురుజనవరి 7 మేజర్ న్యూస్ (సూర్య)అవినీతి వెలికి తీసి వార్తలు అందించిన ముఖేష్ చంద్రకర్ హత్య అత్యంత హేయమైన చర్య అని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోవిలేకరులతో ఆయన మాట్లాడుతూచత్తీస్గఢ్ రాష్ట్రంలో జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య ను డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (%ణవీజీఖ%)రాష్ట్ర కమిటీ తీవ్రంగాఖండిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముకేశ్ చంద్రకర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్. అవినీతి, గిరిజన సమస్యలపై వార్తలు రాశారు. 'బస్తర్ జంక్షన్'ను నడుపుతున్నారని తెలిపారు. అవినీతిని వెలికి తీసినందుకు ముకేశ్ చంద్రకర్ ను హత్య చేయడం అంటే ప్రజాస్వామ్యం ను చంపినట్లే అవుతుందని అన్నారు. హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి దుర్ఘటనలను జర్నలిస్ట్ లు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని కోరారు.

# హెచ్పిసిఎల్ లారీ ఆజార్డ్ యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా వంగ కిరణ్.



కమలాపూర్ జనవరి 7 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలం కేంద్రంలోని హెచ్పీసీఎల్ గ్యాస్ ప్లాంట్, లారీ ఆజార్డ్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కమిటీ నూతన అధ్యక్షుడిగా గూడూరు గ్రామానికి చెందిన వంగ కిరణ్ ను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా లోగిని రాము, ప్రధాన కార్యదర్శి రజిని బాబు, కార్యదర్శి తిరుపతి రెడ్డి, క్యాషియర్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ లను, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీ గౌరవ అధ్యక్షులుగా జమలాపురం సాంబారావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అధ్యక్షులుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకుగాను సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపాడు.

**నిర్లక్ష్యపు డ్రైవింగ్ వద్దు! కుటుంబమే ముద్దు !!**

**- వాహనదారులు మనకోసం మన కుటుంబం ఎదురుచూస్తుందని గమనించాలి**

**- వాహనానికి పూర్తి ధ్రువపత్రాలు ఉండేలా చూసుకోవాలి**

**- రాంగ్ రూట్ లో వెళ్తే కఠిన చర్యలు తప్పవు**

**- దళిత బంధు వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకుని ఉండాలి**

**- సిఐ హరికృష్ణ**






కమలాపూర్ జనవరి 7 మేజర్ న్యూస్ సూర్య :- వాహనదారులు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు క్షేమంగా తిరిగి రావాలని కోరుకునే కుటుంబ సభ్యులు ఉంటారని గమనించి వాహనాన్ని డ్రైవ్ చేయాలని సిఐ హరికృష్ణ వాహనదారులను కోరారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ బస్టాండ్ కూడలిలో కమలాపూర్ పోలీసులు, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ హరికృష్ణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి డ్రైవ్ చేయాలని, కార్ ఉన్న వారు సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవ్ చేస్తే సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాణాలు పాటించకపోవడం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని శారీరకంగా హాని కలిగించడమే కాకుండా మానసిక క్షోభకు గురిచేస్తూ కుటుంబాలకు ఆర్థిక భారాలకు దారితీస్తుందని తెలిపారు. గూడూరు క్రాస్ నుండి కమలాపూర్ బస్ స్టాండ్ వరకు విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి కాబట్టి వాహనదారులు ఎవరు కూడా రాంగ్ రూట్ లో వెళ్లకూడదని రోడ్డు భద్రత చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. కమలాపూర్ మండలంలో ప్రధానంగా దళిత బంధు వాహనాలు ఎక్కువగా ఉన్నాయని,చాలా వరకు వాహనాలకు ఇన్సూరెన్స్ లేదని దళిత బంధు వచ్చి సంవత్సరాలు గడుస్తున్న ట్రాక్టర్ లకు నంబర్ ప్లేట్ పెట్టించకపోవడం చట్ట విరుద్ధమన్నారు. కొద్ది రోజుల క్రితం స్పెషల్ డ్రైవ్ చేసి నంబర్ ప్లేట్ లేని వాహనాలకు నంబర్ వేయించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులు పాల్గొన్నారు.

# ఐఎంఎ మీ ఆలోచన మార్చుకోవాలి




**ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేట్ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి**

**ఓపి అనస్థీషియా ఫీజు పెంపు ఆలోచన వెనకకు తీసుకోవాలి**

**నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రుల ముందు సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతాం**

**సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**

నర్సంపేట, జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): వైద్యం పేరుతో నర్సంపేట పట్టణంలో ప్రయివేట్ హాస్పటల్స్ చేస్తున్న దోపిడీలో భాగంగా ఓపి, అనస్థిషియా ఫీజులు పెంచడం జరిగిందని ఈ ఆలోచనను వెనుకకు తీసుకోవాలని లేకపోతే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై ఆందోళనలు చేపడతామని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ హెచ్చరించారు,సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ సమావేశం ఇప్ప సతీష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పటల్స్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కనీస నిబంధనలను పాటించకుండం , ధనార్జిని ధ్యేయంగా పనిచేస్తున్నాయని. వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చిన పెషేంట్ల ని నిలువు దోపిడీ చేస్తున్నారని. ఇష్టానుసారంగా టెస్ట్ పరీక్షలు, స్కానింగ్, అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదని, కొన్ని హాస్పిటల్స్ లో నోటీసు బోర్డులో డిస్ప్లే చేసినప్పటికీ ఫీజుల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నారు కొన్ని ప్రవేట్ హాస్పిటల్స్ పిఆర్వోలను పెట్టుకుని ఆర్ఎంపీల దగ్గరికి వెళ్లి మా హస్పటల్స్ కు మీ దగ్గరికి వచ్చే పేషంట్లను పంపిస్తే మీకు కమిషన్ అందిస్తామని చెప్పి ఆర్ఎంపీల ద్వారా వచ్చిన పేషెంట్ల దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ మేనేజర్ల పేర్లతో నిర్వహణ చేస్తున్నారని వాటికి ఎలాంటి గుర్తింపు లేదని హస్పటల్ నిర్వహణకు ఉండవలసిన బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ పార్కింగ్ స్థలాలు లేవని వాహనాలను రోడ్లమీదనే పార్కింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు, అవసరం లేకున్నా టెస్టుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని హాస్పటల్లోనే మెడికల్ షాపు నిర్వహించడం వల్ల డాక్టర్లు రాసిన కంపెనీ మెడిసిన్స్ మా హాస్పిటల్ లోనే తీసుకోవాలని ఒత్తిడి తేస్తు హాస్పటల్ కి ఆపదలో వచ్చే పేషెంట్ల దగ్గర నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఇవన్నీ జరుగుతున్న వైద్య శాఖ అధికారులు పట్టించుకోనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులకు సహకరిస్తు ప్రైవేటు హాస్పిటల్స్ వారు చేస్తున్న దోపిడీ లో భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు హాస్పటల్ లపై చర్యలు తీసుకోకపోవాలని, ఆలోచన ఓపి ఫీజు పెంచడం ఆలోచన విరమించుకోవాలని లేకపోతే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, ఎండీ ఫరిదా వజ్జంతి విజయ,బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, నర్సింహా రాములు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గుట్కా వ్యాపారులు అరెస్ట్



వరంగల్ ప్రతినిధి జనవరి7 మేజర్ న్యూస్ ( సూర్య)ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా గుట్కా విక్రయాలు జరుపుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం వరంగల్ ఇంతేజార్గంజ్ పరిధిలోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మొత్తం రూ. 16,200 విలువ చేసే గుట్కా స్వాధీనం చేసుకున్నారు.దాడి పూర్తయిన తర్వాత నిందితులను తదుపరి చర్యల కోసం ఇంతేజార్గంజ్ పోలీసులకు అప్పగించారని టాస్క్ ఫోర్స్ సీఐ బాబులల్ తెలిపారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

### -అబార్షనలపై నిఘా ఉంచాలి

### -మతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ సారంగం.



కురవి, జనవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ):సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం అన్నారు. మంగళవారం ఆశా దే కార్యక్రమాన్ని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలకు ప్రోత్సహించాలని గర్భిణీ స్త్రీలను,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గత నెలలో జరిగిన అబార్షన్ల పై సమీక్షించి క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు మొదటి కాన్పులో ఆడపిల్లలు ఉండి రెండోసారి గర్భం దాల్చిన వారిపై గట్టి నిఘా ఉంచాలని ఆయన అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ కేసులను వంద శాతం పూర్తి చేసి వ్యాధి నిరోధక టీకాలను చేయాలని ఆయన సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి , జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లయీస్ హమాలీల సమ్మె విరమణ.



కేసముద్రం,జనవరి 7, మేజర్ న్యూస్ (సూర్య): గత ఏడు రోజులుగా సివిల్ సప్లై హమాలీలు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయీస్ హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతి హమాలీ రేట్ల ఒప్పందం అమలు చేస్తూ వెంటనే జి.ఓ. విడుదల చేయాలని, జనవరి 1 నుండి ఈ రోజు వరకు 7 రోజులు జరిగిన రాష్ట్ర వ్యాపితంగా సమ్మెను కొనసాగిస్తుండగా మంగళవారం ఎర్ర మంజిల్ లోని జలసౌధ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యాలయం లో పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, తదితరు లతో కూడిన ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ మంత్రి గారికి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2 రోజుల్లో జి.ఓ.ను విడుదల చేస్తామని దానికి అనుగుణంగా సమ్మెను విరమించాలని కోరినారు. అక్టోబర్ 4న జరిగిన ఒప్పందంలో భాగంగా పెరిగిన హమాలీ రేట్ల బకాయిలను చెల్లించాలని కోరగా చెల్లిస్తామని అదే విధంగా స్వీపర్లకు, హమాలీలకు యూనిఫాం కుట్టుకూలితో సహా చెల్లిస్తామని,బోనస్‌ను రూ.7500లు చెల్లించేందు కు నిర్ణయం తీసుకు న్నామని,దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటు బాక్సు రూ.900లకు పెంచిన అగ్రిమెంట్ ప్రకారం ఇస్తామని హమాలీలు ఆందోళన చెందొద్దని మంత్రి విజ్ఞప్తి మేరకు కార్మిక సంఘాల నాయకులు సమ్మెను విరమించారు.గత 7 రోజులుగా ఐక్యంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన సివిల్ సప్లయీస్ హమాలీ సోదరులకు, సహకరించిన అధికారులకు మంద భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం ధర్నా.




### -ప్రజా సమస్యలపై సిపిఎం నిర్విరామపోరాటం

### -సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు

కురవి, జనవరి 7,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రజా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీనిచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఆయన అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం కురవి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం ప్రతినిధి వర్గం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజుమాట్లాడుతూ గ్రామాల్లో రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతుబంధు, కల్యాణ లక్ష్మి , వ్యవసాయ కూలీలకు సహాయం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనిఆయన అన్నారు . ఇల్లు ఇళ్ల స్థలాలువెంటనే ఇవ్వాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యాస్ సబ్సిడీ కరెంట్ సబ్సిడీ కూడా పరిమితంగా కొంతమందికి అందుతుందని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ పేరుతోకేవలం కొందరికే డబ్బులు జమచేసి మిగిలిన రైతులకు వర్తింప చేయలేదని ఆయనఅన్నారు. అర్హులైన వారందరికీ వెంటనే రుణమాఫీ పథకం అమలు చేయాలని ఆయన అన్నారు. రైతు భరోసా రైతులకు 15 వేల రూపాయలు సంవత్సరానికి అందివ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేసి, పాతవారికి సంవత్సరం పాటు పెంచిన పెన్షన్లను కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం అవుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలమీద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించిందని ఆయన అన్నారు. సి పి ఎం పార్టీ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను గుర్తించిప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ నిర్విరామ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం మెడలు వంచి ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సిపిఎం పోరాటం చేస్తుందని తెలిపారు. కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, నల్లపు సుధాకర్, కడియం సత్యం, పిట్టల వెంకన్న ,నాలం వెంకన్న, పోతుగంటి మల్లయ్య, గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య ,రాయల మనోహర్, జక్కుల మల్లయ్య, మాలోతు కిషన్ నాయక్ ,దుస్సా వెంకన్న, కొండ బత్తుల వెంకన్న, కొమ్ము మల్లయ్య, గొల్లపల్లి కృష్ణ, యాతం శ్రీనివాస్, అనిల్, వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



### పెండింగ్ వేతనాలు, 51 జీవోను రద్దు చేయాలని

### ఎంపీడీవోకి వినతిపత్రం.

కొత్తగూడ, జనవరి 07 (మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక ఎంపీడీవో కు అందించారు.గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని,2వ పిఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలి, జీవో 60 ప్రకారం వేతనాలు కేటగిరిల వారిగా చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిరి వారిగా కొనసాగించాలి , కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి,అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని,పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి వారికి కూడా వేతనాలు చెల్లించాలి. గ్రామ పంచాయతీలకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షుడు కల్తీ రమణయ్య,ఈర్ప శీను , సుమన్, వేణు మరియు జిల్లా నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న ముస్కు రమేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాపయ్య ,వెంకటేష్ , జలంధర్ చారి ,ధర్మయ్య, రామయ్య పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి ఒక వరం




### అర్హులైన వారందరికీ

### సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మొగుళ్లపల్లి జనవరి 7 మేజర్ న్యూస్ (సూర్య )ఆడబిడ్డ లకు కళ్యాణ లక్ష్మి ఒక వరమని ,అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ఏకైక లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 36 మంది కళ్యాణలక్ష్మీ మరియు షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 36,04,176 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో అర్హులైన వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేక, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. రూ. 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నా రాష్ట్రాన్ని పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రోజుకు 18 గంటల కష్టపడుతున్నట్లు తెలిపారు.

**యంజేపీ స్కూల్ లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ**

మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి ఎదుర్కొంటున్న సమస్యలను విని, వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా నీటి సమస్య ఉందని విద్యార్థులు తెలుపగా, మిషన్ భగీరథ డీఈఈ సంధ్య కు ఎమ్మెల్యే ఫోన్ చేసి మిషన్ భగీరథ నీటిని రెగ్యులర్ గా ఇచ్చేలా చూడాలని కోరారు. అనంతరం ఈడబ్ల్యూఐడీసీ ఏఈ జీవన్ కు ఎమ్మెల్యే ఫోన్ చేసి స్కూల్లో స్టూడెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ఎస్టిమేట్స్ లను ఈరోజే వేసి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, తక్కలపల్లి రాజు, సంపెల్లి నర్సింగరావు, బోల్లపల్లి రాములు, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి




### - యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్ద బోయిన వీరబాబు

మరిపెడ,జనవరి 07,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్ద బోయిన. వీరబాబు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ఎంఈఓ గాదే అనిత దేవికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యు ఎస్ ఎఫ్ ఐ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో పేద, మధ్యతరగతి చెందిన విద్యార్థినీ,విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఖమ్మం, వరంగల్ ,సూర్యాపేట తదితర జిల్లా కేంద్రాల నుండి పాఠశాలలకు రావడంతో వారు సమయపాలన పాటించటం లేదన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి పిల్లలని ఉన్నతమైన స్థాయికి ఎదిగేలా విద్యను బోధించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు.వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో అర్హులైన విద్యార్థు లకు విద్య అందని ద్రాక్షల మిగిలిందని వాపోయారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మరిపెడ మండల నాయకులు యశ్వంత్ సందీప్ కుమార్ సన్నీ అనీలు కిరణ్ మోహన్ అఖిలేష్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి తలుచుకుంటే కాంగ్రెస్ లేకుండా

### కనుమరుగవుతుంది

### బిజెపి జిల్లాఎగ్జిక్యూట్ మెంబర్ చందు రాజు

### కాంగ్రెస్ పార్టీ దుండగుల దాడిని తీవ్రంగా

### ఖండిస్తున్నాం

### నెల్లికుదురు మండల శాఖ



నెల్లికుదురు జనవరి 7మేజర్ న్యూస్(సూర్య) భారతీయ జనతా పార్టీ తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందనిబిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ చందు రాజు యాదవ్ అన్నారు.సోమవారంమండల శాఖ ఆధ్వర్యంలో చందురాజుయాదవ్ విలేకరులతోమాట్లాడుతూ హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ ప్రధానకార్యాలయంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన దుండగులుదాడిచేయడానికితీవ్రంగాఖండిస్తున్నామని అన్నారు.గాంధీభవన్ లేకుండా చేయడానికి మా మండలంలోని 5000 మందికార్యకర్తలు చాలని,రాజ్యాంగంపై గౌరవంతోతగ్గుతున్నామని అన్నారు.ఈ కాంగ్రెస్ దాడి పైఈ చర్య పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని,లేనట్లయితేనిరసన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.వారితోమండల కార్యదర్శి దుస్స యాకయ్య,డీజే వైఎం నాయకులుపెరుమండ్లశివ సాయి గౌడ్,తదితరులు ఉన్నారు.

## శబరిమల కు బయలుదేరిన

## అయ్యప్ప స్వాములు



వరంగల్ ప్రతినిధి జనవరి7 మేజర్ న్యూస్(సూర్య)అయ్యప్ప స్వాములు అయ్యప్ప దీక్ష ముగించుకొని నగరంలోని రంగశాయి పేటకు చెందిన అయ్యప్ప మాల దారులు మంగళవారం శబరిమల కి బయలుదేరారు.రంగశాయిపేట ప్రాంతానికి చెందిన స్వాములు 41 రోజులు దీక్ష ముగించుకొని రంగసాయిపేట లోని రామాలయం, మహంకాళి ఆలయం,భవాని శంకర ఆలయం, రామలింగేశ్వర ఆలయాల్లో ఇరుముడులు కట్టుకున్నారు. అనంతరం రైలు ప్రయాణం ద్వారా శబరిమల కి బయలుదేరారు.ఈ కార్యక్రమంలోబజ్జూరి నెలరాజు, గొల్లపెల్లి సుదర్శన్,రాజశేఖర్ మిరియాల శీను,కటకం రంజిత్,ఈశ్వర్,సంతోష్, దత్తు సత్యనారాయణ ఈశ్వర్ సాయి ప్రభాకర్ మహేందర్ పెద్ద రాజన్న పాల్గొన్నారు.

## నీరుకుళ్ళ వాసికి సివిల్స్ లో 255 ర్యాంకు





ఆత్మకూరు , ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పోతరాజు హరిప్రసాద్ సివిల్స్ లో ఆల్ ఇండియా లో 255 ర్యాంకు సాధించారు 255 ర్యాంకు సాధించడం ఆత్మకూరు మండలంలోని మొదటి వ్యక్తిగా పేర్కొ నవచ్చు .హరి ప్రసాద్ ముంబై ఐఐటీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివారు ఆ తర్వాత జపాన్ లోని ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తు ఆ తర్వాత సివిల్స్ కు ప్రిపేర్ అయ్యారు అని అతని తండ్రి నల్లబెల్లి మండలం నందిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పోతరాజు కిషన్ తెలిపారు. ఆ తర్వాత సివిల్స్ లో 255 ర్యాంక్ సాధించారని చెప్పారు. కఠోర శ్రమ తోనే సివిల్స్ సాధ్యం అని అన్నారు. సివిల్స్ లో ర్యాంక్ సాధించడం తో పోతరాజు కిషన్ కుటుంబాలలో ఆనందోత్సాహాలు జరుపుకున్నారు

## డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం : డా. టీ. సుధాకర్




భీమదేవరపల్లి, ఏప్రిల్ 22(మేజర్ న్యూస్ సూర్య):యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దామని డా. టీ. సుధాకర్ పిలుపునిచ్చారు. జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర మండలంలో రెండవ రోజుకు చేరుకుంది. మంగళవారం మండలంలోని గొల్లపల్లి, గట్ల నర్సింగాపూర్, ముస్తఫాపూర్ గ్రామాల్లో యాత్రను కొనసాగించారు. ఈ యాత్ర లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. సుధాకర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకంతో యువతి, యువకుల అనారోగ్యం పాడై బ్రతికించలేని పరిస్థితుల్లో అవయవాలు దెబ్బతింటాయన్నారు. గంజాయి లాంటివి వాడడం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం చూపి, ప్రవర్తనలో మార్పులు వస్తాయన్నారు. దీంతో మత్తులో ఏం చేస్తున్నారో తెలియని స్థితికి చేరుకొని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై నిఘా పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కవ్వా లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, ఏపిఎం దేవానంద్, మేకల వీరన్న, చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, ఇల్లందుల లక్ష్మణ్, ఎదులాపురం తిరుపతి, సీసీ మాడుగుల నాగమణి, మంగ రామచంద్రం, మాడుగుల ఈశ్వరయ్య, రేణిగుంట్ల బిక్షపతి, బొల్లంపల్లి మమత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ప్రభంజనాన్ని సృష్టించిన హసన్పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు.





















హసన్పర్తి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ (సూర్య). ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో హసన్పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాల సత్తాను చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపిసి లో కె చివరచన 1000 మార్కులకు గాను 989 ఎం చరణ్ తేజ 887, ఎంపీసీ లో గొడిశాల విష్ణువర్ధన్ 988, జి. విశ్వాని 954, పి. విశ్వశ్రీ 944, సి ఈ సి లో బి సుస్మిత 939, టీ. పున్నం చందర్ 925, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపిసి లో 440 మార్కులకు గాను ఎం ఆదిత్య కు 435, ఎం.చరణ్య 431, జి. చైతన్య 411, ఎంపీసీలో 470 మార్కులకు గాను సిహెచ్ సాత్విక 452, శ్రీ వర్ష 447, టి. సాహితీ 446, సీఈసీ లో 500 మార్కులకు గాను కె.రశ్మిత సింగ్ 415 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తాను చాటారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి. సునీత, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ చకిలం రాజేశ్వరరావు, అధ్యాపకులు అభినందించారు.

# తొర్రూరు ట్యాంక్ బండ్, చెన్నూరు-పాలకుర్తి రిజర్వాయర్ల పనులు వేగవంతం చేయాలి



### ఎండాకాలంలో త్రాగునీటి కొరత ఉండొద్దు

### నీటిపారుదల శాఖ సమీక్షలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గంలో ఎండాకాలంలో త్రాగునీటి కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సిఈ తో కలిసి ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యంగా ఎండాకాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. తొర్రూరు ట్యాంక్ బండ్ పనులపై ఇప్పటి నుంచే నీటి నిల్వలను కాపాడుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని, అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరా నిరవధికంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నీటి నిల్వల వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వచ్చే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి చుక్కనీటిని ఉపయోగకరంగా మార్చేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలకు త్రాగునీటి తాకిడి లేకుండా ఉండేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో త్రాగునీటి సమస్యను అధిగమిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కాలువల పూడికతీత సమస్య ప్రధానంగా ఉందని, పలు ప్రాంతాల్లో కాలువల్లో భారీగా పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సక్రమంగా జరగడం లేదని, దీంతో సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పైరుల సాగు నిలిచిపోకుండా ఉండేందుకు కాలువల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చిన్నకాల్వల విషయంలో స్థానిక అధికారులతో కలిసి పంచాయతీలు, గ్రామస్థాయి సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని కి వారి శాఖల వారీగా అధికారులు త్రాగునీటి ప్రాజెక్టుల అమలు, నీటి నిల్వల వినియోగ ప్రణాళిక, కాలువల పూడిక తొలగింపు తదితర అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో నివేదిక ద్వారా వివరించారు. మున్సిపల్ అధికారులు పట్టణ ప్రాంతాల్లో నీటి సరఫరాపై తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు.

ఆత్మకూరు , ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ ప్రభుత్వం మంగళవారం వెల్లడించిన ఇంటర్ ఫలితాల్లో ఆత్మకూరు మండలం ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 30 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు , ద్వితీయ సంవత్సరంలో 42 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి తెలిపారు. ఇందులో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1) బయగాని వర్షిత సిఇసి లో 859/1000, 2) గోల్కొండ వెంకటేష్ సిఇసి లో 752/1000, మార్త సిద్దార్థ సీఈసీ లో 750/1000 లు మార్కులు సాధించి టాపర్ గా నిలిచారని వీరిని కళాశాల ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో గ్రామీణ విద్యార్థినుల ప్రతిభ




భీమదేవరపల్లి, ఏప్రిల్ 22(మేజర్ న్యూస్ సూర్య):ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో భీమదేవరపల్లి మండలంలోని కళాశాలల విద్యార్థినిలు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. వంగర పీవీ రంగారావు బాలికల విద్యాలయం లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జి. రాణి (466), ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆర్. అక్షయ (990) మార్కులను సాధించారు. ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బోడ చైతన్య (434), ద్వితీయ సంవత్సరం బైపిసి లో పులి పూజిత (982), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో ఈ. శిరీష (455), ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో జె. స్వాతి (959), ఎస్ ఆర్ టి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీహెచ్ డబ్ల్యూ లో సల్లూరి రవళి (442), ద్వితీయ సంవత్సరం ఎం ఎల్ టీ లో సీతు (944), ఏకెవిఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎం ఎల్ టీ లో శ్రీకర్ (406), ద్వితీయ సంవత్సరం ఎం ఎల్ టీ లో త్రివేణి (943) మార్కులను సాధించి అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల పట్ల తల్లిదండ్రులతో పాటు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

### మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పై చర్యలు తీసుకోవాలి.

### తుడుందెబ్బ,జిల్లా అధ్యక్షులు,కుంజనర్సింగరావు.



కొత్త గూడ, ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ గిర్జన సంక్షేమ అధికారిగా దొడ్డి దారినకొనసాగుతున్న,గుగులోత్ దేశి రామ్ ఇష్టా రాజ్య దోపిడీకి తెర తీస్తూ అక్రమ సంపాదనే ధ్యేయంగా కొందరు ఉద్యోగ అనుచరులను తాబే దారులుగా ఉపయోగిస్తూ మహబూబాబాద్ జిల్లాలో, ఉండబడిన గిర్జన సంక్షేమ పాఠశాలలు,వసతి గృహాలను సంపాదన వనరు గా మార్చుకుంటూ ఆయా పాఠశాలల,వసతి గృహాల సిబ్బంది పై లేని పోనీ ఆరోపణలు చేయిస్తూ, మానసిక వేధింపులకు,గురి చేస్తూ కొందరు వ్యక్తుల ద్వారా నిరాధార మైన ఆరోపణ లను పేపర్ ప్రకటనలు చేయిస్తూ గిర్జన సంక్షేమ శాఖ లో పని చేస్తున్న సిబ్బంది ని భయాందోళనకు గురి చేస్తూ వారి ద్వారా ఆర్థిక దోపిడీ ని కొనసాగిస్తున్న గిర్జన సంక్షేమ అధికారి దేశిరామ్ పై విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు,డిమాండ్ చేశారు.

# మార్క్సిజం లెనిన్ యిజం మావో ఆలోచన విధానం అనుసరణీయం



సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్.కార్యదర్శి. ఇడంపాక శ్రీశైలం.

కొత్త గూడ ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్ (సూర్య)సిపిఐ ఎంఎల్ 56వ ఆవిర్భావ దినోత్సవం, అక్టోబర్ రష్యా విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పొలదుసు కృష్ణ స్మారక భవనం ముందువున్నా జెండా గద్దెపై సుత్తి కొడవలి గుర్తు ఎర్రని జెండాను ఆవిష్కరించి లెనిన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.మండలంలోని ముష్మి, లడాయి గడ్డ, బోత్త వానిగూడెం, ఎదుళ్లపల్లి, పో గుళ్లపల్లి, పెగడపల్లి, ఓటాయి, ఎంచగూడెం, గుండంపల్లి, లక్షింపురం, దుర్గారం, గుంజేడు తదితర గ్రామాలలో పార్టీ ఆవిర్భావ సందర్భంగా జెండాలు ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న లెనిన్ పుట్టిన రోజున,భారతదేశంలో చారిత్రిక రాజకీయ నేపధ్యంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది.నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో అర్థవలస అర్థ భూస్వామ్య సమాజాన్ని కూల్చి నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం ఎందరో అమరవీరులు తమ రక్తాన్ని నేలతల్లి ముక్తి కోసం ధారపోశారని అన్నారు. వర్గ సంకర రాజకీయాలను ఓడించి విప్లవ రాజకీయాలు విప్లవ పంధాను ముందుకు తీసుకొచ్చి దేశ ప్రజల ముందు నిలబెట్టింది, పార్లమెంటరీ రాజకీయాల ద్వారా ఈ వ్యవస్థ మారదని దీర్ఘకాల ప్రజాయుద్ధపంద అంతిమంగా సాయుధ పోరాటం ద్వారా ఈ వ్యవస్థ మారుద్దని విశ్వసించి ఆచరించి దానికోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రజలకు విశ్వాసం కలిగించింది సిపిఐ ఎంఎల్, నేటికీ ఆ రాజకీయాలే ప్రజల విముక్తికి మార్గమని ఆచరణలో రుజువైంది.నేడు బిజెపి హిందూ మతోన్మాదం పేరుతో దూకుడుగా ముందుకు వచ్చి ప్రజల మధ్య ఐక్యత లేకుండా మతం,కులం,విభజన రాజకీయాలకుపాల్పడుతుంది మధ్య భారతదేశంలో మైనింగ్ కంపెనీల ప్రయోజనాల కొరకు అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి నక్సలైట్ల అణచివేత పేరుతో ఆపరేషన్ కగార్ ని తీసుకొచ్చి ఆదివాసీ అమాయక ప్రజలను లను హత్యలు చేస్తుందని ఆరోపించారు. తక్షణమే ఆపరేషన్ కగార్ ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్క్సిజం లెనినిజం మావో ఆలోచన విధానమే అనుసరణీయమని దాని వెలుగులో ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారుప్రజలకుపిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, బూర్కా బుచ్చి రాములు, భూక్య శంకర్, పూర్ణచందర్, జామ్ల, రామ్ సింగ్, నరేష్, బిచ్చు, జక్కుల సమ్మయ్య, ఐలయ్య, పిట్టల దేవేందర్, కొమురయ్య, ఈసం రామస్వామి, తాళ్లపల్లి ప్రభాకర్, భానోత్ మోహన్, రాందన్,ఈరియా,గట్టి భద్రక్క, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం.. ఆరోగ్య లక్ష్యం..






ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

దేవరుప్పుల ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల పరిధిలోని నీర్మాల, సింగరాజుపల్లి గ్రామాల అంగన్వాడి టీచర్ల సమక్షంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ పోషణ పక్షం ఆరోగ్య లక్ష్యమని, గర్భిణీలు పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారు అని అన్నారు. అలాగే ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని కూడా తీసుకోవాలనీ, పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డులలో బరువు సూచించిన విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి పిల్లల బరువులు ఎత్తులు తనిఖీ చేయించి వారి ఎత్తు బరువు, పెరిగేలా చూడాలని చెప్పారు. అలాగే ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తే ఆటపాటల విద్యతో పాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను క్షేమంగా చూసుకుంటారని చెప్పడం జరిగింది. పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలు, పరిశుభ్రతపై తల్లులకు కిశోర బాలికలకు వృద్ధులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రీ స్కూల్ తల్లులందరికీ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగిందని, ఇందులో గర్భిణీలకు శ్రీమంతాలు చేయడం జరిగిందని తెలిపారు. శ్రీమంతాల కోసం ఎడమ ఇందిరా చీరలు, బల్లి సంతోషిని గాజులు, బల్లి సతీష్ స్వీట్స్ అందజేశారు. అలాగే ప్రవీణ్ టెంట్ వేసి సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నిర్మల ఉమా లక్ష్మి ఆయాలు ఆశ వర్కర్లు యాదలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి భాగ్యరాజ్ మహిళా సంఘాల ప్రతినిధులు వల్లి సంతోషిణి, సతీష్, గర్భిణీలు, బాలింత, కిషోర్ బాలికలు, గ్రామ పెద్దలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.